APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 12-03-2025 | సంపుటి : 15 | సంచిక : 229 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్ 2లో



మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ 2లో

## కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగం

- నీళ్లు లేక.. కరెంట్ రాక వ్యవసాయం అధోగతి
- మరోమారు కాంగ్రెస్‌పై మండిపడ్డ కెటిఆర్
- చేతికొచ్చిన పంటలు ఎండుతున్నాయని ఆవేదన
- కాంగ్రెస్ అంటేనే కరువు, కాటకాలని ఎద్దేవా



**హైదరాబాద్- నీలగిరివార్త :** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతాంగం ఆగమైపోతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగుకు సరిపడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నా పట్టించుకునే నాధులు లేరని అన్నారు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లిపోతున్నాడు. ఏం చేయాలో దిక్కుతోచక కొందరు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. మరికొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. అన్నదాతల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కేటీఆర్ అన్నారు. అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుండి జహీరాబాద్ వరకు వ్యవసాయం తిరోగమనం లో ఉందన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్.. రైతుల గుండెలు మండిపోతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో నడి ఎండకాలంలోనూ చెరువులు మత్తళ్లు దుంకాయని కేటీఆర్

మిగతా 2వ పేజీలో...



## అధ్యక్షా..

### నేటినుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం
- అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు
- ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం



**హైదరాబాద్- నీలగిరివార్త :** బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజష్టుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు ప్రకటించారు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులతో పాటు అంశాలు చర్చకు రానున్నాయి. కెసిఆర్ తొలిరోజు హాజరవుతారని ఇప్పటికే కెటిఆర్ సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపుపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టేఅవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చ లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బ్జడెట్ కేటాయింపులపై

మిగతా 2వ పేజీలో...



## అసెంబ్లీకి నేను వస్తున్నా..


- అసెంబ్లీలో సమస్యలపై పోరాడుదాం
- ప్రభుత్వ తీరును సహేతుకంగా ఎండగడదాం
- బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో కెసిఆర్ కీలక ఆదేశాలు

**హైదరాబాద్- నీలగిరివార్త :** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి , అసెంబ్లీలో విపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి రానున్నారు. నేనూ వస్తున్నా.. మీరంతా రావాలి..సమస్యలపై పోరాడుదాం అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9:30 నిమిషాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సూచించారు. ప్రతిరోజూ అసెంబ్లీకి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. అరగంట ముందుగా 9:30 కే అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశాల్లో మాట్లాడే అంశాలపై పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. 'హామీల అమల్లో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు, సృష్టించిన ఆస్తుల గురించి సుదీర్ఘంగా వివరించాలి. పదేళ్లలో బీఆర్ఎస్ నాలుగు లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ 14 నెలల్లోనే

మిగతా 2వ పేజీలో...

## శాంతిభద్రతలకు పెద్దపీట

- గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం
- అత్యాచారాలు చేసి తప్పించుకకోవడం కుదరదు
- ఆడబిడ్డలకు రక్షణగా శక్తియాప్ తీసుకొచ్చాం
- వివేకా హత్య వెనక అసలు కోణం అప్పుడు అర్థం కాలే
- తానెప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించను
- అసెంబ్లీలో సిఎం చంద్రబాబు వెల్లడి



**అమరావతి- నీలగిరివార్త :** ఆడ బిడ్డలపై అత్యాచారం చేసిన వారు ఇకపై తప్పించుకోలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. రాష్ట్రంలో మత విద్వేషాలు లేని వాతావరణం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఠాల కుమ్ములాటలు..ఇక చెల్లవని..రాష్ట్రంలో రౌడీలు ఉండడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. రౌడీయిజం చేసి తప్పించుకుంటామంటే కుదరదన్నారు. భూ వివాదాల తోపాటు భూ కబ్జాలు భయంకరంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే భూ కబ్జాలపై ప్రత్యేక చట్టలున్నాయని.. అవి గుజరాత్ అమలు చేస్తోందన్నారు. భూ కబ్జాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా

మిగతా 2వ పేజీలో...

## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

- దత్తత గ్రామంలో మంత్రి సీతక్కతో కలసి పర్యటన
- గిరిజనుల ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ఆశ్చర్యం
- కొండపర్తిలో పర్యటించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**ములుగు- నీలగిరివార్త :** తాను దత్తత తీసుకున్న ములుగు జిల్లా కొండపర్తి గ్రామానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోడ్డు మార్గాన చేరుకున్నారు. మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ కిషోర్ , కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు. ఆదివాసీలు వారి నృత్యాలతో ఆకట్టుకున్నారు. కుమురం భీమ్, బిర్సా ముండా విగ్రహా లకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క

మిగతా 2వ పేజీలో...





## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

- కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి – భువనగిరి – చౌటుప్పల్ వరకు ఆర్ఆర్ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి

మిగతా 2వ పేజీలో...




## గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

- 447.088 మార్కులతో సత్తా చాటిన హర్షవర్ధన్

2లో



## గద్దర్ అవార్డులపై ప్రభుత్వం కీలక ప్రకటన

- 13 నుంచి దరఖాస్తుల స్వీకరిస్తామని వెల్లడి

2లో

## పసుపు రైతుల ఆందోళన కనిపించడం లేదా

### ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ కవిత



**నిజామాబాద్- నీలగిరివార్త :** నిజామాబాద్ పసుపు రైతుల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. పసుపు రైతుల ఆందోళనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే రేవంత్ ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. మాటలు చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ఎందుకు ముందుకు రావడం లేదని కవిత ప్రశ్నించారు. క్వింటా పసుపు పంటకు రూ.15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు పసుపు పంటకు కనీసం రూ. 9 వేలు రాని పరిస్థితి ఉందన్నారు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. ఇది రైతులను నయవంచన చేయడమే, మోసం చేయడమేనని కవిత విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు తీసుకువచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను

మిగతా 2వ పేజీలో...



## టీబీజేపీ చీఫ్‌గా రాంచందర్‌రావు?

- మాజీ ఎమ్మెల్సీకి జాతీయ నాయకత్వం నుంచి పిలుపు
- పాత వారికే పదవి అన్న డిమాండ్‌తో రాంచందర్‌కు సీనియర్ల మద్దతు
- అధ్యక్ష నియామకం నేపథ్యంలో ఎన్నో ఈక్వేషన్లు, మరెన్నో క్యాలిక్యులేషన్లు
- ప్రెసిడెంట్ ఎంపిక డైలీ ఎపిసోడ్‌గా కంటిన్యూ అవుతున్న నేపథ్యం

2లో



# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

**రోబోలను రంగంలోకి దింపిన అధికారులు**

**నాగర్‌కర్నూలు- నీలగిరివార్త :**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా.. సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్ శునకాలు మృతదేహాల ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటు ఇటుగా మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉంది. మిగిలిన వారు సొరంగం చిట్ట చివరి భాగం దగ్గర టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో టీబీఎం మిషన్ కట్టింగ్, డీ వాటరింగ్ కొనసాగుతుంది.శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ సమయంలో 8 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్ , క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అక్కడ తవ్వకాలు చేపట్టారు అధికారులు. ఆదివారం నాడు డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపిన రెస్క్యూ టీమ్స్ ఓ ఇంజనీర్ మృతదేహాన్ని వెలికితీశాయి. రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ కట్టింగ్, నీటి తొలగింపు పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎంతమాత్రం అలసిపోకుండా, బృందాలు ఎప్పటికప్పుడు తమపనిని చురుకుగా కొనసాగిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ , రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

# గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పరీక్షలకు 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే సగానికి సగం మంది మాత్రమే గ్రూప్-2 పరీక్షలను రాశారు. 2024 డిసెంబర్ 15, 16న పరీక్షలు నిర్వహించారు.

**447.088 మార్కులతో సత్తా చాటిన హర్షవర్ధన్**

తెలంగాణ గ్రూప్ -2 పరీక్ష ఫలితాల్లో పలువురు విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 600 మార్కులకు పరీక్షలు జరగ్గా.. నారు వెంకట హర్షవర్ధన్ అనే విద్యార్థి 447.088 మార్కులతో తొలి ర్యాంకుతో మెరవగా.. వడ్లకొండ సచిన్ రెండో ర్యాంకు, బి. మనోహర్ రావు మూడో ర్యాంకులతో సత్తా చాటారు. టాప్- 31 ర్యాంకుల్లో అందరూ అబ్బాయిలే ఉండటం గమనార్హం. రాష్ట్రంలో 783 గ్రూప్ -2 ఉద్యోగాల భర్తీకి గతేడాది డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించిన టీజీపీఎస్సీ.. మంగళవారం మధ్యాహ్నం ఫలితాలు విడుదల చేసిన విషయం తెలిసిందే.

# గద్దర్ అవార్డులపై ప్రభుత్వం కీలక ప్రకటన

**13 నుంచి దరఖాస్తుల స్వీకరిస్తామని వెల్లడి**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక 'గద్దర్ అవార్డ్స్'ను ఈ ఏడాది ఉగాది నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఎంట్రీలను ఆహ్వానించింది. అయితే అనుకోని కారణాల వలన ఈ వేడుక ఉగాది నుంచి ఏప్రిల్ మొదటివారంలో నిర్వహించబోతున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తాజాగా స్పష్టత ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం (2014) నుంచి 2013 వరకు ఒక్కో సినిమాకు ఉత్తమ చలన చిత్రం అవార్డును ఇవ్వబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ అవార్డుల విధివిధానాలను ఇటీవల ఖరారు చేసిన ప్రభుత్వం, మార్చి 13 నుంచి దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. వేడుకలలో సినిమా నటులతో పాటు దర్శకులు, సాంకేతిక నిపుణులతో పాటు ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక విద్యా, సామాజిక ఔచిత్యం, జాతీయ సమైక్యతను ప్రోత్సహించే చిత్రాలు, బాలల సినిమాలు, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర ఆధారిత చిత్రాల విభాగాల్లో ప్రభుత్వం పురస్కారాలు ఇవ్వనుంది. ఇవే కాకుండా తొలి ఫీచర్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్ వంటి విభాగాల్లోనూ ఈ అవార్డులను ప్రదానం చేయాలని భావిస్తోంది. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణలు రాసిన వారికి, నటీనటులు, సాంకేతిక నిపుణులకు కూడా ఈ గౌరవాన్ని అందించనున్నారు. అలాగే తెలంగాణ సినిమా రంగంలో అసాధారణ సేవలు అందించిన పైడి జయరాజ్, కాంతారావు పేర్లతో కూడా ప్రత్యేక పురస్కారాలను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది.తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకూ ఈ అవార్డును ఇవ్వనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పైడి జయరాజ్, కాంతారావు, ఎం.ప్రభాకర్‌రెడ్డి పేర్లతో అవార్డులు కొనసాగించాలని నిర్ణయించింది.

# టీబీజేపీ చీఫ్‌గా రాంచందర్‌రావు?

- మాజీ ఎమ్మెల్సీకి జాతీయ నాయకత్వం నుంచి పిలుపు
- పాత వారికే పదవి అన్న డిమాండ్‌తో రాంచందర్‌కు సీనియర్ల మద్దతు
- అధ్యక్ష నియామకం నేపథ్యంలో ఎన్నో ఈక్వేషన్లు, మరెన్నో క్యాలిక్యులేషన్లు
- ప్రెసిడెంట్ ఎంపిక డైలీ ఎపిసోడ్‌గా కంటిన్యూ అవుతున్న నేపథ్యం



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మాజీ ఎమ్మెల్సీ బీజేపీ రాష్ట నేత రాంచందర్ రావుకు బీజేపీ జాతీయ నాయకత్వం పిలుపు అందింది. ఢిల్లీలో అందుబాటు లో ఉండాలని జాతీయ నాయకత్వం చెప్పింది. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి నియామక ప్రక్రియను బీజేపీ జాతీయ నాయకత్వం వేగవంతం చేసింది.రాష్ట్రఅధ్యక్షుడి నియామకం నేపథ్యంలో రాంచందర్ రావుకు జాతీయ నాయకత్వం పిలుపుపై పార్టీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేస-ంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు ఉన్న సంగతి తెలిసిందే! తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపిక పార్టీ హైకమాండ్ కు చాలెంజ్ గా మారింది. ఎందరో ఆశావహులు. ఎన్నో ఈక్వేషన్లు. మరెన్నో క్యాలిక్యులేషన్ల మధ్య నాలుగైదు నెలలుగా తెలంగాణ బీజేపీ ప్రెసిడెంట్ ఎంపిక డైలీ ఎపిసోడ్‌గా కంటిన్యూ అవుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రేసులో ఎంపీలు ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, రఘునందర్ రావుతో పాటు బీజేపీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, చింతల రాంచంద్రారెడ్డి పేర్లు వినిపిస్తూ వస్తున్నాయి. ఇక అనూహ్యంగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మరో జాతీయ నేత మురళీధర్ రావు పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. ఈటల రాజేందర్ అధ్యక్ష రేసులో ముందున్నారని ఆయన సన్నిహితులు ప్రచారం చేసుకుంటుండటం పార్టీలో అసంతృప్తులకు దారి తీస్తోందట. ఇక నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జాతీయ స్థాయిలో తనకున్న పరిచయాలతో అధ్యక్ష పదవి కోసం గట్టిగానే ప్రయత్నం చేస్తున్నారట. మెదక్ ఎంపీ రఘునందన్‌రావు సైలెంట్‌గా అధ్యక్ష పదవి కోసం లాబీయింగ్ చేస్తున్నారట. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి కాకుండా పాత వారికే అధ్యక్ష పదవి ఇవ్వాలన్న డిమాండ్‌తో రాంచందర్ రావు సీనియర్ల మద్దతు కూడగట్టినట్లు టాక్. ఎంపీల్లో ఎవరికి చాన్స్ ఇచ్చినా పార్టీ తమ కంట్రోల్ ఉండదని భావిస్తున్న ఒకరిద్దరు సీనియర్ నేతలు పాయల్ శంకర్ పేరును ప్రతిపాదించినట్లు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. మొత్తంగా ఏ క్షణంలోనైనా బీజేపీ జాతీయ నాయకత్వం నుంచి ప్రకటన రావొచ్చన్న టాక్ బలంగా వినిపిస్తోంది. తెలంగాణ కాషాయ రథసారథిగా ఎవరికి అవకాశం దక్కబోతుందో చూడాలి.

# కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగం

మొదటిపేజీ తరువాయి..
గుర్తు చేశారు. నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలబోతున్నాయని మండిపడ్డారు. నాడు కాలువల నిండా నీళ్లతో ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు కేసీఆర్ అండగా నిలిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పడావుబెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలి పంటలను ఎండబెడుతుందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత కరంటు, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోళ్లతో రైతు కంటినిండా నిద్ర, కడుపు నిండా సంతోషంగా ఉన్నాడని కేటీఆర్ గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో రైతభరోసా రాదు, సాగునీళ్లు ఇవ్వరు, కరంటు ఇవ్వరు, విత్తనాలు దొరకవు, ఎరువులు ఉండవు, అన్ని గండాలు దాటుకుని పంటలు పండిస్తే కొనుగోళ్లు ఉండవు అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయ అనుకూల విధానాలతో పండగలా వ్యవసాయం ఉండే అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతపై కక్షగట్టి వ్యవసాయాన్ని ఆగంపట్టించారని మండిపడ్డారు.

# అధ్యక్షా..

మొదటిపేజీ తరువాయి..
ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ కూలిన ఘటనపై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి.. వాటిపై చర్చ కు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు.

## అసెంబ్లీ ముందు ఆందోళనలు, ధర్నాలు నిషేధం

శాసనసభ సమావేశాలు జరిగినన్ని రోజులు అసెంబ్లీ ఆవరణలో ఎలాంటి ఆందోళనలు, నిరసనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులతో స్పీకర్ ప్రసాద్‌కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ బండా ప్రకాశ్, సీఎస్ శాంతికుమారి,ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలు జరిగినన్ని రోజులు సభ లోపల, వెలుపల శాంతియుత వాతావరణం ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభకు సకాలంలో చేరుకొనేలా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. బ్జడెట్ సమావేశాలు ఎక్కువ రోజులు జరుగుతాయని, గతంలో మాదిరిగానే ఈ సమావేశాలకు ప్రభుత్వం, అధికారులు సహకరించాలని కోరారు. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని, సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో ముద్రించాలని అధికారులకు సూచించారు. శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ... సమావేశాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా పని చేయాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరుకావాలని సూచించారు. సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

# అసెంబ్లీకి నేను వస్తున్నా..

మొదటిపేజీ తరువాయి..
లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసింది. అప్పుల విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని బలంగా తిప్పి కొట్టాలి. భారీగా అప్పులు చేసినా హామీలు అమలు చేయడం లేదు. రైతుబంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. అసెంబ్లీ మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరుపై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్స్, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదలచేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రజా సమస్యలు ఎండగట్టాలి. దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రశ్నించాలి..' అని మాజీ సీఎం కేసీఆర్ సమావేశంలో తెలిపారు.

# శాంతిభద్రతలకు పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..
పకడ్బందీ చట్టాలు తీసుకు వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. మంగళవారం సీఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ.. తాను సైతం ఎన్నికల హడావుడిలో ఉండి వైఎస్ వివేకా హత్యపై అర్థం కానీ పరిస్థితి నెలకుందని వివరించారు. హోమ్ మంత్రి, ఉన్నతాధికారులు, డిజిపి ఇంతమంది ఉండి కూడా వైఎస్ వివేకా హత్య అర్థం కాలేదన్నారు. తామంతా తొలుత గుండెపోటు అనుకున్నామని చెప్పారు. వైఎస్ వివేకా కుమార్తె వైఎస్ సునీత పోస్ట్ మార్టం నిర్వహించాలన్నారు. కాబట్టి అసలు విషయం తెలిసిందని చెప్పారు. నా చేతిలో కత్తి ఫొటో పెట్టి.. నారా సుర రక్త చరిత్ర అని రాయించారన్నారు. తన రాజకీయ జీవితంలో హత్య రాజకీయాలు లేవని ఆయన కుండబద్దలు కొట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు జాగ్రత్త ఉండాలి.. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చెయ్యడం ఎమ్మెల్యేల బాధ్యత అని పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో ఎదురు దాడి చేస్తే తప్పించు కోలేరు.. ప్రేమ పేరుతో మహిళలను ముగ్గులోకి దింపుతున్నారు.. ఇలాంటివి సహించేది లేదు.. చిన్న చిన్న అమ్మాయిలపై అత్యాచారాలు జరుగుతున్నాయి.. ఎక్కడ గంజాయి, డ్రగ్స్ దొరికినా అయిపోతారు జాగ్రత్త అని ఆయన వార్నింగ్ ఇచ్చారు. సమస్యలు చెప్పాలనుకుంటే చెప్పండి.. కానీ, రౌడీయిజం చేస్తే ఊరుకోం.. శక్తి యాప్ అందరూ ఇన్‌స్టాల్ చేసుకోవాలి.. ఒకసారి ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే బాధ్యత తీసుకోవాలి.. పోలీసులు జాగ్రత్తగా లేకపోతే వారిపై కూడా చర్యలు ఉంటాయి.. దిశ యాప్ ఒక దిక్కుమాలిన యాప్.. శక్తి యాప్ మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రజల్లో చైతన్యం లేకపోతే చట్టాలు వృథా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. ప్రజల్లో చైతన్యం లేకుంటే చట్టాలకు విలువ ఉండదని స్పష్టం చేశారు. ప్రతి మహిళ శక్తి యాప్ ను రక్షణగా వాడుకోవాలని సూచించారు. మహిళల్లో చైతన్యం తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదేనని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. శక్తి యాప్ అత్యంత శక్తివంతంగా రూపొందించామన్నారు. పోలీసులు నిర్లక్ష్యం వహించినా వారి ఫెయిల్యూర్ సైతం రికార్డు అవుతుందని చెప్పారు. ఇలాంటి ఉదంతాలు వెలుగు చూస్తే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని రాష్ట్రంలోని ప్రతీ మహిళనూ కోరుతున్నామన్నారు. శక్తి యాప్‌కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఈ సందర్భంగా టీడీపీ క్యాడర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంతో కీలకమన్నారు. గత వైసీపీ ప్రభుత్వహయాంలో గంజాయి.. డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై అప్పట్లో అధికార వైసీపీని ప్రశ్నిస్తే.. పవిత్ర ఆలయాలుగా భావించే టీడీపీ కార్యాలయలపై దాడులు చేశారని వివరించారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఒక్క ఎకరాలో కూడా గంజాయి పడకుండా చూడాలని పేర్కొన్నారు. టెక్నాలజీ ద్వారా గంజాయి డ్రగ్స్ అరికడతామన్నారు. అందుకోసం ఇప్పటికే ఈగల్ టీమ్‌నూ ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని వివరించారు. అయితే గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. రాష్ట్రంలో అసాంఘిక కార్యకలాపాలతోపాటు రౌడీయిజాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించని స్పష్టం చేశారు. తమ పిల్లలపై.. ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.



# మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ

**అత్యున్నత పురస్కారంతో సత్కారం**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్'ను మోదీకి ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గులాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ప్రస్తుతం మారిషస్ పర్యటనలో ఉన్న మోదీ.. ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, ఆయన సతీమణి వీణా రామ్ గులాంలకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కి వచ్చాను. అప్పటికీ హోలీకి పది రోజులే ఉంది. ఈ సారి హోలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.



# కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

మొదటిపేజీ తరువాయి..
ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం రూ. కోటి 50 లక్షల విలువైన పనులు ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అగన్వాడీ కేంద్రంలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. మహిళల కొరకు మిర్చి యూనిట్, మసాల, పసుపు, పిండి యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ మాట్లాడుతూ.. 'ఆదివాసీలు వెనకబడి ఉన్నారు కాబట్టి అధికారులందరూ కలిసి ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. ఇక్కడ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడం చాలా ఆనందం అనిపించింది. ఈ కొండపర్తి గ్రామాన్ని దేశంలో రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి. నేను ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చాను. మా గ్రామం కూడా నా చిన్నప్పుడు కొండపర్తిలానే ఉండేది.కొండపర్తిలో తయారుచేసే మసాలా, కారం, పసుపు ఒక ప్రత్యేక బ్రాండ్ లు గా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

# రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

మొదటిపేజీ తరువాయి..
ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. 62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు' అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# పసుపు రైతుల ఆందోళన కనిపించడం లేదా

మొదటిపేజీ తరువాయి..
పరామర్శించడం లేదని మండిపడ్డారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో రైతులకు ప్రయోజనాలు కలగడం లేదని అన్నారు. పసుపు పంటకు ధరలు పెంచుతామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పారని .. కానీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి పసుపు రైతులను ఆదుకోవాలని కవిత డిమాండ్ చేశారు.

# లెక్చరర్లకు నేడు నియామకపత్రాలు

**రవీంద్రభారతిలో అందించనున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి మార్చి 12న బుధవారం నియామక పత్రాలు ఇవ్వనున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నారు. జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు 1,292 మంది, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు 240 మందిని ఇటీవల టీజీపీఎస్సీ ఎంపిక చేసింది. కొత్తగా నియమితులైన లెక్చరర్లకు విద్యా శాఖ విధానాలు, బోధన పద్ధతులపై శిక్షణ ఇచ్చి కాలేజీల్లో పోస్టింగులు ఇవ్వనున్నట్లు విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా తెలిపారు. కొత్త లెక్చరర్ల నియామకాలతో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.



## మంత్రాలయంలో ప్రభుత్వ భూములకు లిఖితపూర్వక బోర్డులను నియమించాలి

**సిపిఐ మండల సమితి డిమాండ్**



నీలగిరి వార్త , మంగళవారం

మంత్రాలయం గ్రామంలో ప్రభుత్వ భూములు రి సర్వే చేసి ప్రభుత్వ భూములలో మఠం కట్టడాలు ఉంటే వాటిని ప్రభుత్వ కట్టడాలుగా గుర్తించి ఆ భూమి ప్రభుత్వ భూమి అని లిఖితపూర్వక బోర్డులను నియమించాలి అదేవిధంగా రైతుల నుండి తీసుకున్న భూములకు కూడా రీ సర్వే చేయించి ఎంత మంది రైతులు మఠం కు భూములను దానం చేసి న వాళ్లకు మఠం లో ఉద్యోగాలు ఇచ్చారన్న విషయాన్ని 40 రోజుల్లో గా తెలపాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని మంత్రాలయం తహశి ల్దార్ గారికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.వి. భాస్కర్ యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి ఎస్ .లక్ష్మన్న నాయక్ ,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం. రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి టీ. థామస్ ల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

## మతిస్థిమితం లేని వ్యక్తిని కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి

**పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆశ్రమం సింగనేడు నరసన్న మృతి చెందిన డెడ్ బాడీని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఫ్రీజర్ బాక్స్ లో మార్చురి నందు భద్రపరిచారు**





నీలగిరి వార్త 11/03/2025

రోడ్డు ప్రమాదంలో హాలహర్వి చిలకలదోన మధ్య కస్తూర్బా గాంధీ బాలికల స్కూల్ దగ్గరలో మతిస్థిమితం లేని అనాథ మగ మనిషిని కర్ణాటక ఆర్టీసీ బస్సు %ఖూ 36 ఫీ% 1471 బెంగళూరు నుండి రైచూర్ వెళ్లే బస్సు ఢీకొని తీవ్ర గాయాలు అయ్యాయి అటుగా వెళ్తున్న కొంతమంది వ్యక్తులు నందవరం మండల పోలీస్ స్టేషన్ శ్రీనివాస్ ఎస్ఐ సార్ గారికి సమాచారం అందించగా హుటాహుటిన వెళ్లి చూసి గాయపడిన వ్యక్తిని ఎమ్మిగనూర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు తరలించి వీఆర్వో ఇచ్చిన రిపోర్టు ఆధారంగా కేసును ఎఫ్ ఐ ఆర్ చేశారు.

డాక్టర్లు చూసి ఈయన చనిపోయాడని నిర్ధారించారు కానిస్టేబుల్ రాముడు వీరేష్ గారు పట్టణంలో ఉన్న పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆశ్రమానికి సమాచారం ఇచ్చారు సింగనేటి నరసన్ననందవరం మండల ఎస్సై గారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు చనిపోయిన వ్యక్తి యొక్క పూర్తి వివరాలు తెలుసుకునని వారు ఇన్వెస్టిగేషన్ చేపడతామని తెలిపారు సింగనేటి నరసన్న శవ పరీక్ష నిమిత్తం మార్చురిలో ఫ్రిజర్ బాక్స్ లో శవాన్ని భద్రపరిచారు అనంతరం రేపు అంత్యక్రియలు జరుగుతాయని పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కమిటీ సభ్యులు తెలిపారు. మానవతావాదులు ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాలు సామాజిక సేవకులు పాల్గొనాలని కోరారు.

## ఆపదలో అండగా అచేతన స్థితిలో యువకుడు సుదర్శన్

**పది వేల నగదు ఇచ్చిన ఎమ్మార్పీఎస్..**

**నెల సరి సరకులు ఇచ్చిన పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ**



నీలగిరి వార్త, మంగళవారం

ఎమ్మిగనూరు మండలం గువ్వలదొడ్డి గ్రామానికి చెందిన సుదర్శన్ ఓ పద్దెనిమిది నెలల క్రితం అందరి యువకుల్లా హుషారుగా తిరుగుతూ , కష్టపడి పనిచేస్తూ తన భార్య , పిల్లలతో హాయినా గడిపాడు , కాని విధి వెక్కరింతో , భగవంతుని పరీక్షో కొన్ని రోజులు విడువని జ్వరంలో టైఫాయిడ్ , మలేరియా కలిపిరావడంతో మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలు లో ప్రయివేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా కోలుకోలేక అక్కడే కోమాలోకి వెళ్ళడం తో సుమారుగా పది లక్షల రూపాయలు ఖర్చు చేసి ఖరీదైన వైద్యం చేయించినా అనారోగ్య , అచేతన స్థితిలో నుండి కోలుకోలేకపోవడంతో స్థోమతకు మించి ఖర్చు చేసినా సదరు యువకుడు కోలుకోలేని వ్యాధితో పదహారు నెలలుగా కోమాలోనే ఉంటూ కనుచూపు కదలిక కూడా లేక అచేతన స్థితిలో ఉన్న సుదర్శన్ దయనీయ పరిస్థితి గువ్వలదొడ్డి రవి ద్వార సమాచారం తెలుసుకున్న ఎమ్మిగనూరు ఎమ్మార్పీఎస్ బృందం కడిమెట్ల గిడ్డయ్య , ముగతి ప్రతాప్ , పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు సింగేటి నరసన్న , లిటిల్ ఫ్లాక్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రవీణ్ కుమార్ , నందవరం చక్రవర్తి ఆధ్వర్యంలో సదరు భాదితుడు సుదర్శన్ భార్య ఆరోగ్యమ్మ , వారి పిల్లల కుటుంబ ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయంగా పదివేల రూపాయల నగదు , నెలసరి నిత్యావసర సరుకులు వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రోగ్రాం కోర్డినేటర్ ఇబ్రాహీంపురం రాజు , నందవరం చక్రవర్తి , మాదిగ విధ్యార్థి సమాఖ్య నాయకులు నందవరం అజయ్ , ఆలహర్వి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ , సాల్మన్ , పెద్దమర్రివీడు ఆంజనేయులు , రవి , ఎర్రకోట సభాన్ తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజం అవసరం



**దేవులపల్లి అమర్ ఐజేయు మాజీ అధ్యక్షుడు**

నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్న లిస్ట్ మరియు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ వారి జిల్లా ద్వితీయ మహాసభ ప్రగతి రిసార్ట్లో మంగళవారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఐజెయు మాజీ జాతీయ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కిం గ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు విరాహత్ అలీ భారత రాష్ట్ర సమితి జాతీయ స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజర య్యారు, ఈ సంద ర్భంగా ఐజెయు మాజీ అధ్య క్షుడు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ విలువల తో కూడిన జర్నలిజం అవసరం ఉన్నదని ఆయన అన్నారు, జర్నలిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవ హరి స్తున్న తీరు ఆక్షేపనీయంగా ఉన్నదని ఆయ న అన్నారు, జర్న లిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఆయన దుయ్యబట్టా రు, తెలంగాణ రాష్ట్ర స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ పుట్టగొడుగుల్ల అనేకమంది జర్నలిస్టులమని చెప్పుకొని తిరుగుతూ వ్యవస్థ ను పలుచన పడేస్తున్నారని ఆయన అన్నారు, ఇట్లాంటి వాటిపై జర్నలిస్టులు దృష్టి కేంద్రీకరించ వలసిన అవసరం ఉన్నదని ఆయన పిలుపునిచ్చారు, భారత రాష్ట్ర సమితి స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా నిలబడతామని ఆయన హామీ ఇచ్చారు, రాబోయే రోజుల్లో అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టితో ఆలోచన చేసేందుకు బాధ్యత తీసుకొని మీకు అండగా నిలబడతానని ఆయన జర్నలిస్టులకు భరోసా కల్పించారు, జిల్లాలోని జర్నలిస్టులకు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా రక్షణకు అవ సర పడిన ప్రీమియమును అందజేసిన భారత రాష్ట్ర సమితి జాతీయ స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డికి జిల్లా కార్యవర్గము కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్య క్రమంలో జాతీయ రాష్ట్ర జిల్లా జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు

**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి.**

**జిల్లా జర్నలిస్టుల తరుపున 5 లక్షల ప్రమాద భీమా రుసుము చెల్లించిన కార్తీక్ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ప్రమాద భీమాకు యువ నేత,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి 3 లక్షల చెక్కును అందజేశారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి ట్రస్ట్ తరుపున మంగళవారం జరిగిన జిల్లా మహాసభలో ఈ చెక్ ను యూనియన్ మాజీ జాతీయ అధ్యక్షులు దేవుల పల్లి అమర్,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి, కోశాధికారి వెంకట్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు విరహత్ అలీ,రామనారాయణ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ముఫిసిల్ కమిటీ చైర్మన్ పేపర్ శ్రీనివాస్ తదితరులతో కలిసి ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి లను జర్నలిస్ట్ నాయకులు,సభ్యులు అభినందించారు. గతంలోను ఈ విధంగా సహకరించి,పలు నియోజకవర్గ పాత్రికేయులకు ప్లాట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. భవిష్యత్తు లోను జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి ప్రకటించారు.







# విలువలతో కూడిన విద్యను అందించాలి

**కిడ్జీ పాఠశాల ప్రథమ వార్షికోత్సవం**

**అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు**

**ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**






దేవరకొండ నీలగిరి వార్త

విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ , క్రీడలు సంస్కృతిక కార్యక్రమాలతో పాటు సైన్స్ రంగాలలో సైతం నిష్ణాతులను చేయడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని కిడ్జీ పాఠశాల ప్రథమ వార్షికోత్సవం మంగళవారం చిన్నారుల ఆట పాటలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ నేడు విద్య ప్రాధాన్యత పెరిగిందని ప్రతి తల్లిదండ్రులు సైతం విద్యార్థుల భవిష్యత్తు కోసం మంచి పాఠశాలను ఎంచుకుని పాఠశాలలలో చేర్పిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలకు విద్యార్థుల భవిష్యత్తు కోసం మేనేజ్మెంట్ సైతం ఉత్తమ ఉపాధ్యాయులచే అత్యుత్తమ బోధనను అందించి విద్యార్థుల ఉన్నత శిఖరాల వైపు తీసుకెళ్లాలని ఆయన తెలిపారు ఈ పాఠశాలను గత సంవత్సరం తానే ప్రారంభించారని ఏడాది కాలంలో వందలాదిగా విద్యార్థులతో విజయ పరంపర కొనసాగిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు . దేవరకొండ లాంటి ప్రాంతంలో ఇలాంటి పాఠశాలలు రావడం హైదరాబాద్ తరహాలో కార్పొరేట్ పాఠశాలల కు మించి మంచి విద్యా బోధన అందిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి స్కూల్ గ్రూప్ కింగ్ స్టన్ డిసౌజా, ప్రదీప్ రెడ్డి, నాగభూషణ్, అనురాధ భాను సాహూ, డైరెక్టర్స్ నల్లగాసు విజయ్, గార్లపాటి శ్రీధర్, బాణాల ప్రవీణ్, ఏలే శ్రీకాంత్, గోవిందు నాగరాజు, ప్రిన్సిపాల్ మల్లేశ్వరి ,అకాడమీ హెడ్ సిరీన్ విన్సీ, యాంకర్లు విహాన్ ,రుచిత, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ దేవరకొండ మాజీ ఎంపీపీ నల్లగాస్ జాను యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మాజీ ఎంపీపీ పల్ల నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, రేఖ శ్రీధర్ రెడ్డి, బిక్కు నాయక్, ఏడుపుల గోవిందు, కిన్నెర హరికృష్ణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విజయశాంతి వెనుకున్న అదృశ్య శక్తి ఎవరు...?

కూకట్ పల్లి మార్చి 11 నీలగిరి వార్త

మాజీ ఎంపీ సినీ నటి విజయశాంతికి ఊహించని విధంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కొంతకాలంగా క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్న ఆమెను పెద్దల సభకు పంపించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి అని చర్చ జరుగుతుంది.రాష్ట్ర నేతల్లో ఎవరైనా విజయశాంతిని సిఫారస్ చేశారా లేదా సొంతగా విజయశాంతి లాబీయింగ్ చేసుకున్నారా అనే చర్చ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయంగా జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన విజయశాంతి తర్వాత పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడ పెద్దగా కనిపించలేదు. గాంధీభవన్ లో జరిగిన పార్టీ కార్యక్రమాలను సైతం ఆమె హాజరైన సందర్భాలు చాలా తక్కువేనని ఆ పార్టీ సీనియర్లు మాట్లాడుకుంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలకు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల విషయాల పైన ఆమె ఎక్కడ స్పందించలేదు. దీంతో యాక్టివ్ పాలిటిక్స్ విజయశాంతి దూరంగా ఉంటున్నారని అందరు భావించారు. కానీ నాలుగైదు రోజుల కిందట ఉన్నట్టుండి ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలను కలిసింది. ఆమెను ఢిల్లీలో చూసిన తెలంగాణ రాష్ట్ర లీడర్లు పెద్దగా పట్టించుకోలేదు కానీ ఉన్నట్టుండి ఆమెకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడంతో అందరూ షాక్ కు గురయ్యారు. ఏఐసిసి నేతలు స్వయంగా విజయశాంతికి ఫోన్ చేసి ఢిల్లీకి పిలిపించుకుని పదవి ఆఫర్ చేసినట్లుగా ఆమె సన్నిహితులు చెబుతున్నారు. హై కమాండ్ లోని ఒక సీనియర్



నేతతో ఆమె లాబీయింగ్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. మరోపక్క కేసీఆర్ ని బిజెపిని సైతం ఎండగట్టడంలో విజయశాంతి చాలా చురుగ్గా ఉంటుందని భావించిన ఐ కమాండ్ ఈ నిర్ణయం తీసుకుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎమ్మెల్సీ అయిన తర్వాత క్యాబినెట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయశాంతిని తీసుకుంటారని ఊహాగానాలు సైతం చక్కర్లు కొడుతున్నాయి.

## ఎంఆర్ పిఎస్ మండల ఉపాధ్యక్షుడు కలకోట్ల రాజేష్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మార్చి 11 నీలగిరి వార్త

ఎం ఆర్ పి ఎస్ ఆత్మకూరు మండలం ఉపాధ్యక్షుడు సుమన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శివ సాయి అంబులెన్స్ శివ సాయి ట్రావెల్స్ ఓరుగల్లు చైర్మన్ కలకోట్ల రాజేష్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కోడెపాక కుమార్ హాజరయ్యారు. కలకోట్ల రాజేష్ నీ శాలువాతో సత్కరించి కేకు కట్ చేయించారు. ఈ సందర్భంగా కోడెపాక కుమార్ మాట్లాడుతూ సుమన్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండదండలుగా నిలుస్తూ ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్న కలకోట్ల రాజేష్ ఇలాగే నిరుపేదలకు సేవ చేస్తూ కలకాలం ఆయురారోగ్యాలతో కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మానగాని రాకేష్ జితేందర్ పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ , మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చే వరకు ఎలాంటి నియమాకాలను చేపట్టకూడదని గ్రూప్1, గ్రూప్2, గ్రూప్ 3పరీక్ష ఫలితాలను ప్రకటించడానికి ఖండిస్తూ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగయ్య, గన్నారం అల్లూరి తొంట సాయిలు మాట్లాడారు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కామారెడ్డిలో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలని అప్పటివరకు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలుపడం జరిగిందని తెలిపారు. ఇచ్చిన మాట సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోని వెంటనే వర్గీకరణ చేయాలని తెలిపారు. ఈదీక్షలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తోల్ల యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంతి పద్మారావు, నాగిరెడ్డి పేట మండలం అధ్యక్షులు తొంట సాయిలు,గన్నారం అల్లూరి,గణేష్, సంగమేశ్వర్ , బీఎస్పీ పార్టీ సీనియర్ ఎర్ర శివరాజ్ , లింగం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి షీ టీం పై అవాహన కార్యక్రమం




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

దేవునిపల్లి మండలం అడ్లూరు గ్రామం,జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ నందు కళాబృందం ప్రోగ్రాం నిర్వహించనైనది. కార్యక్రమములో షీటీం, సైబర్ క్రైమ్,గురించి అవగాహన కల్పించనైనది. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 108, 1930, 181 ల విలువలు తెలుపనైనది. ప్రతి మహిళ ఫోన్ నందు %ు -ూుటవ ఖజూజూ% డౌన్లోడ్ చేసుకోవాలి ఇది మహిళలకు చాలా అత్యవసరమైనది అని తెలుపడం జరిగింది, ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వారికి తెలుపునైనది మరియు మారకద్రవ్యాల వినియోగాన్ని అందరూ మానుకోవాలని తెలియజేయడం జరింగింది కళాబృందం మరియు భరోసా టీం కళాశాల హెడ్మాస్టర్ సుమలత పాల్గొన్నారు.

## 15 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభం

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



నీలగిరి వార్త పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : మార్చ్ 11:

గోదావరిఖని లక్ష్మీ నగర్ లో సింగరేణి సంబంధించిన 15 కోట్ల నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొందల గడ్డలా మారుతున్న పారిశ్రామిక ప్రాంతాన్ని ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లతో కలిసి వారి సలహాలతో నగరాన్ని పునర్ నిర్మిస్తున్నామని అన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ ఎవరిని ఇబ్బందులు పెట్టడం లేదని అన్నారు. అంతే కాకుండా అర్హత కలిగిన స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సింగరేణి స్థలాలను అక్రమించుకున్న వారి నుంచి భూములను తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా షాపింగ్ కాంప్లెక్స్ సంబంధించిన ఇప్పటికే డిజైన్ పూర్తి చేశామని, ఇందుకు ప్రజలు వ్యాపారులు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి మునిసిపాలిటీలో ఎల్.ఆర్.ఎస్. హెల్ప్ లైన్ డెస్క్‌లను కలెక్టర్ పరిశీలించారు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:





అనధికార లే అవుట్లు, వ్యక్తిగత ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని దరఖాస్తు దారులు సద్వినియోగ పరుచుకునే విధంగా సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం కామారెడ్డి మునిసిపాలిటీ లో ఎల్.ఆర్.ఎస్. హెల్ప్ లైన్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే అవుట్లు, ప్లాట్ల రెగ్యులరైస్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఫోన్ల ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. మార్చి 31 వరకు ప్రభుత్వం కల్పిస్తున్న రిబేట్ గురించి విస్తృతంగా దరఖాస్తుదారులకు తెలిసే విధంగా ప్రచారం చేయాలనీ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్. ఎస్. పై ఏర్పాటుచేసిన కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతీ దరఖాస్తు దారునికి సమాచారం అందించి, రీబేట్ గురించి తెలియజేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతీ రోజూ ఎల్.ఆర్.ఎస్.పై సమీక్షించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.

పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా మొక్కలకు వాతరింగ్ నిర్వహించాలని అన్నారు. అవసరమైన ట్యాంకర్ లను కొనుగోలు చేయాలనీ ఇప్పటికే చెప్పడం జరిగిందని, పార్కు ల్లో చిన్న పిల్లలు ఆదుకునేందుకు, జిమ్ వంటివి ఏర్పాటుచేయాలని తెలుపడం జరిగిందని, వాటిని తొందరగా ఏర్పాటు చేయాలని తెలిపారు. వేసవికాలం నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అద్దె పై బోరుబావులు గుర్తించాలని సూచించారు. అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అన్నారు. హరిత హారం. క్రింద నాటిన మొక్కలను సంరక్షించాలనీ తెలిపారు.

పట్టణంలో అనధికారికంగా ఏర్పాటుచేసిన హోర్డింగ్స్ లను తొలగించాలని, పర్మిషన్ ఉన్న హెూర్డింగ్స్‌లపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకొనుటకు అనుమతించాలని తెలిపారు.డిమాండు మేరకు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలనీ తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ వేణు గోపాల్, సహాయ ఇంజనీర్ శంకర్, టీ.పి.ఎస్. గిరిధర్ ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర యువ ప్రముఖ్‌గా డా.వంగ రాహుల్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లికి చెందిన డా.వంగ రాహుల్ ను స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర యువ ప్రముఖ్ గా ఆల్ ఇండియా స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ఆర్.సుందరం జీ నియమించినట్లు తెలంగాణ ప్రాంత సంఘటనా మంత్రి రచ్చ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం రాయపూర్ లో మార్చ్ 9,10 తేదీల్లో జరిగిన అఖిల భారత స్వదేశీ జాగరణ మంచ్ సమావేశాల్లో ప్రకటించారు. డా.రాహుల్ ఆర్ఎస్ఎస్ లో స్వయం సేవక్ గా ఉంటూనే ఇది వరకు ఏబీవీపీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యక్షుడిగా, కామారెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడిగా, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రేరణ ప్రముఖ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థి ఉద్యమాల్లో, తెలంగాణ ఉద్యమంలో అనేక రకాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల పరిరక్షణలో, తెలంగాణ విశ్వ విద్యాలయం సౌత్ క్యాంపస్ అభివృద్ధిలో తనదైన శైలి ప్రదర్శించారు. అనంతరం స్వదేశీ జాగరణ మంచ్ కామారెడ్డి జిల్లా సంపర్క ప్రముఖ్‌గా, జిల్లా కన్వీనర్‌గా బాధ్యతల్లో కొనసాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అఖిల భారత స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ఆర్.సుందరం జీ, దక్షిణ మధ్య క్షేత్ర (తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాలు) సంఘటనా మంత్రి జగదీష్ జీ, దక్షిణ మధ్యక్షేత్ర ప్రముఖ్ డా.లింగమూర్తి జీ, తెలంగాణ ప్రాంత కన్వీనర్ హరీష్ బాబు,తెలంగాణ ప్రాంత సంఘటనా మంత్రి రచ్చ శ్రీనివాస్ లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. స్వదేశీ జాగరణ మంచ్ ,స్వావలంబి అభియాన్‌లో యువకులను సమాయత్తం చేసేందుకు మరింత బాధ్యతాయుతంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆయనకు రాష్ట్ర బాధ్యత రావడం పట్ల పలువురు జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## ప్రతిజ్ఞ దివాసును విజయవంతం చేసిన కళాకారులకు కృతజ్ఞతలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ నృత్య కళానికేతన్ ఉద్యమ కళాకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యాలయం వేములవాడ నందు తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ఆదివారం రోజున ప్రతిజ్ఞ దివాసును హైదరాబాదులోని ట్యాంక్ బండి పై ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమం కి తెలంగాణ ఉద్యమ కళాకారులను ఉద్యమ కారులను నాయకులు నాయకురాలు అలాగే రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి టియుఎఫ్ ఛానల్ రాష్ట్ర అధ్యక్షులు వెంగళ భాస్కర్ అలాగే మహిళా విభాగ రాష్ట్ర కమిటీ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ఉద్యమకారులు ఉద్యమ కళాకారులు మహిళా కళాకారులు నాయకులు నాయకురాలు పాల్గొని ప్రతిజ్ఞ చేయడం జరిగింది తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ కళాకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మేనిఫెస్టోలో పొందు పరుస్తూ ఇచ్చిన హామీలు అమలుపై ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరుతూ ఉద్యమకారుల ఉద్యమ కళాకారుల గుర్తింపు కోసం కమిటీ వేసి ఉద్యమ కారులు ఉద్యమ కళాకారులను అధికారికంగా గుర్తిస్తూ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమ కళాకారుల సంక్షేమం కోసం ప్రత్యక నిధి కేటాయించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మరియు నెలకు 25 వేల గౌరవ వేతనం అలాగే అర్హులైన ఉద్యమ కళాకారులకు తెలంగాణ సాంస్కృతిక సారధిలో 1000 మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుచున్నాము మార్చి 11 2025 నుండి ప్రజాప్రతి నిధులకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మంత్రులకి వినతిపత్రంలను అందజేయగలరని మనవి ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ కళాకారులు వెంబడి సంతోష్ కుమార్ వెదిరే రవి కనపర్తి హన్మాండ్లు చిలుముల రమేష్ చారి గుమ్మడి రాజేశం గౌడ్ అన్నారపు హరీష్ బుర్రి శంకరయ్య తో పాటు వివిధ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడిలో తడి బట్ట స్నానం చేసి సవాల్ స్వీకరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి




నీలగిరి వార్త పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :మార్చ్ 11:



రామగుండం గోదావరిఖని బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,పార్టీ శ్రేణులు సమక్షంలో మొరుమూరు మట్టి విషయంలో జరిగిన కొన్ని పరిణామాలలో భాగంగా కార్యకర్తల కోసం తన అభిమానుల కోసం సవాల్ ని స్వీకరించి తడి బట్ట స్నానం చేసి పోచమ్మ గుడిలో ప్రమాణం చేసిన బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మట్టి దందాలో అక్రమాలు బయట పెట్టడం జీర్ణించుకోలేక మట్టి కాంట్రాక్టర్లను పురమాయించి అడ్డదిడ్డ మాటలు చెబుతూ లేని పోనీ నిందారోపణలు చేసి గుడిలో చొస్తారా అని ఆరోపణ చేయడాన్ని సవాల్ గా తీసుకున్న కౌశిక హరి ఎవరు డబ్బులు ఇచ్చారు ఎవరు మధ్యవర్తిత్వం చేశారు వారు వచ్చి అసలు నిజాలు బయటపెట్టాలని దానికి ఎంతకైనా సిద్ధమని అవసరమైతే మళ్లీ ఇదే గుడిలో లేదా రామాలయంలో లేదా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చర్చకు సిద్ధమా అని ఆయన అన్నారు బూడిద దందాలో మట్టి దందాలు అక్రమాలు చేయకపోతే ఎందుకు ఆ సమస్యను పరిష్కరించడం లేదని ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని మీ చిన్న చిన్న లీడర్లతో అవగాహన రాహిత్యంతో ప్రెస్ మీట్ లు పెట్టించడం కాదు అని ఏదైనా సత్తా ఉంటే దమ్ముంటే చర్చకు రండి అని కౌశిక హరి అన్నారు అనంతరం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని ప్రజల కోసం పనిచేస్తుందని బిఆర్ఎస్ నాయకులు పై ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం సరికాదని దీనికోసం ఎంతైనా ఇందాకైనా బిఆర్ఎస్ పార్టీ పక్షాన కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు అన్నారు.

## భిక్నూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

భిక్నూర్ పోలీస్ స్టేషన్‌ను కామారెడ్డి జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర ఐపీఎస్. మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు, రికార్డ్ గదులను పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల సమాచారం, స్టేషన్ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను ఎస్పి అడిగి తెలుసుకున్నారు. ఎస్పి వెంట సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ వున్నారు.

## అమరవాది లక్ష్మీనారాయణకు ఆర్యవైశ్య మహాసభ నాయకుల మద్దతు



నీలగిరి వార్త:-

తెలంగాణ రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అధ్యక్షతన ప్రస్తుత జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, మాజీ అధ్యక్షులు, మాజీ కార్యదర్శిలు, మరియు కౌన్సిలర్ మెంబర్లు, తెలంగాణ జిల్లాలోని అన్ని జిల్లాల మహాసభ అధ్యక్షులు, పాల్గొని అమరవాది లక్ష్మీనారాయణ కు సంఘీభావం తెలుపుతూ అమరావది లక్ష్మీనారాయణ ఉప్పల్ భగయత్‌ను అభివృద్ధి బాటలో నడిపించాలని అన్ని జిల్లాల అధ్యక్షులు తెలియజేయడం జరిగింది. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభను కాపాడి మహాసభ పరువు పోకుండా పేద ఆర్యవైశ్యులకు, బీద ఆర్యవైశ్యులకు ఆదుకొని ముందుకు సాగాలని మీ వెన్నంటి ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు అందరు కూడా మద్దతు తెలపడం జరిగింది. ఇందులో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కైలాసు శ్రీనివాస్ రావు గుప్తా, కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శన్ గుప్త, గౌరీ శంకర్, ఉప్పల హరిధర్, మోటూరి మురళి, మోటూరి రాజు గుప్త ,మహంకాళి విజయ్, పోల విట్టల్, పోల సుధాకర్, బచ్చు పురుషోత్తం, పాల్గొనడం జరిగింది.

## మోడల్ స్కూల్లో మిడ్ డే మీల్స్ చెక్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ నాగిరెడ్డిపేట్ గ్రామంలో పిల్లలకు మంచి రుచికరమైన కూరలు భోజనంపెట్టాలని మిడ్ డే మీల్స్ వాళ్లకి చెప్పడం జరిగింది .పిల్లల దగ్గరికి వెళ్లి టిఫిన్ బాక్స్ ఎవరు తీసుకురావద్దు స్కూల్ పిల్లలందరూ మధ్యాహ్న భోజనం చేయాలని పిల్లలతో కూడా రుచికరమైన వంటలు పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ,క్రమశిక్షణ సభ్యులు రామచంద్ర రెడ్డి, తాండూర్ పి ఎస్ సి ఐ చైర్మన్ గంగారెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు ఇమామ్, కోఆర్డినేటర్ సంజీవులు విట్టల్ నరసింహారెడ్డి, విలేజ్ మైనార్టీ అధ్యక్షులు కలీం ,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాము హుస్సేన్ ,ఐఎంసి డైరెక్టర్ నాగేశ్వర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో 2వ రోజు రిలే నిరాహారదీక్షలు





**కూకట్ పల్లి మార్చి 11 నీలగిరి వార్త**
రెండవ రోజు ఆత్మకూర్ మండలంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు మహాజన మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నదునూరి రఘు మాదిగ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం ఈ ఎఫ్ జిల్లా నాయకులు ఆర్షం స్వామి మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి అని ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఆమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియమాకాలు నిలిపివేయాలి అని త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ రిలే దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆర్షం సుధాకర్ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కలకోటి రాజేష్ మాదిగ మండల సీనియర్ నాయకులు ఆర్షం స్వామి మాదిగ మండల కార్యదర్శి సిలువేరు శ్రీనివాస్ మాదిగ జిల్లా నాయకులు కోడపాక కుమార్ మాదిగ అర్శం బలరాం మాదిగ నవీన్ మాదిగ మండల నాయకులు హర్షం శంకర్ మాదిగ మండల మాజీ అధ్యక్షులు నాగేల్లి రాజు మాదిగ శివరాజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కేంద్రం ఆమోదం



**కూకట్ పల్లి మార్చి 11 నీలగిరి వార్త**
తెలంగాణ రాష్ట్రంలో గల ప్రసిద్ధ ఆలయం రేణుక ఎల్లమ్మ బల్కంపేటలో ఉంది. ఈ ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీం కింద అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చింది. దేశంలో ఆలయాల అభివృద్ధి టెంపుల్ టూరిజం కోసం కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రసాద్ స్కీం పథకం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బల్కంపేట ఆలయ అభివృద్ధికి ఆమోదం తెలుపుతున్నట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా రు 4.21 కోట్ల వ్యయంతో ఒకేసారి 2 వందల మందికి పైగా వసతి కల్పించే దిశగా ఆధునిక సౌకర్యాలతో మూడంతస్తుల అన్నదాన భవనాన్ని అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు రేణుక ఎల్లమ్మ దేవస్థానం అభివృద్ధి ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినందుకు ప్రధాని మోడీ కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ శేకావత్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఇది భక్తులకు సౌకర్యాలను పెంచడమే కాకుండా హైదరాబాదులో ఆలయం ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడడానికి కూడా దోహదపడుతుందని కిషన్ రెడ్డి కొనియాడారు. కాగా గతంలో తెలంగాణలోని ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ప్రసాద్ పథకంలో స్థానం సంపాదించిన విషయం తెలిసినదే. ఈ ఆలయంలో వంద గదుల సామర్థ్యం గల అతిధి గృహం అన్న ప్రసాదం భవనం క్యూ కాంప్లెక్స్ లను అభివృద్ధి చేసేందుకు ఆమోదం తెలిపారు.

## ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ నాణ్యత పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి



**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 11**
మునగాల: మునగాల మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ నాణ్యతను మునగాల మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్మించాలని కాంట్రాక్టర్కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య,మండల ఉపాధ్యక్షులు కాలే సామెల్, గ్రామశాఖ అధ్యక్షులు నాయకులు సైదిరెడ్డి, పాషా, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో మౌళిక వసతుల కొరత తీవ్రంగా ఉంది

### జనసేన ఇంచార్జ్ డా. మాధవ రెడ్డి



**శేరిలింగంపల్లి ,నీలగిరి వార్త**
శేరిలింగంపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవ్ రెడ్డి చందానగర్ డివిజన్లోని జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గత అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న ప్రధాన సమస్యలపై స్పందించారు.
డా. మాధవ్ రెడ్డి మాట్లాడుతూ, “శేరిలింగంపల్లిలో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉంది. వాటి పరిష్కారం కోసం స్థానిక ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. అయినప్పటికీ, ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు” అని విమర్శించారు.
ముఖ్యంగా ప్రస్తావించిన సమస్యలు:
1. గచ్చిబౌలిలోని 400 ఎకరాల అడవి భూమిని వేలం వేయకుండా రక్షించాలి.
2. మంజీరా పైప్లైన్ రోడ్ మరమ్మతులు, అభివృద్ధి తక్షణం చేపట్టాలి.
3. లింగంపల్లి రైల్వే వండర్ పాస్ పనులను వేగవంతం చేయాలి.
4. ప్రజలకు అవసరమైన వైద్య సదుపాయాలు, శానిటేషన్, మురుగునీటి వ్యవస్థ, రహదారుల అభివృద్ధి.
5. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి.
6. ప్రైవేట్ స్కూల్, కాలేజీల్లో అధిక ఫీజుల వసూలుపై నియంత్రణ.
7. వేసవికాలంలో అనుమతి లేకుండా, చట్టానికి విరుద్ధంగా పాఠశాలలు, కాలేజీలు నిర్వహిస్తున్న తరగతులపై కఠిన చర్యలు.
డా. మాధవ్ రెడ్డి ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, “శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం తక్షణ చర్యలు చేపట్టాలి. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సమస్యలు పరిష్కరించాలి. లేకపోతే, జనసేన పార్టీ తరఫున ప్రజలతో కలిసి భారీ ఉద్యమాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాం” అని హెచ్చరించారు.జనసేన పార్టీ శేరిలింగంపల్లి ప్రజలకు మద్దతుగా నిలుస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతుందని డా. మాధవ్ రెడ్డి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఉలిసి శ్రీనివాసరావు అరుణ్ ,హరి నాయక్ , రాజేష్ నిరంజన్ ,ప్రదీప్ సరోజ్ పంతాల రంగా కనకయ్య నాయుడు శివ శ్రీనివాసరావు సాయి వెంకట్రావు అడ్డాల భూలోకరావు నరసింహారావు నాగిశెట్టి రవి తేజ భద్ర , రాహుల్ సుధాకర్, విజయ్, రాజేష్ , భూలోకరావు మరియు జన సైనికులు వీర మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు..
జై హింద్ . జై జనసేన

## స్వచ్ఛమైన నీటితో దుర్గం చెరువు కళకళలాడాలి

### బల్దియా కమీషనర్ ఇలం భర్తీ



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
శేరిలింగంపల్లి ఐటి జోన్లో అత్యంత కీలకమైన దుర్గం చెరువును స్వచ్ఛమైన నీటితో కళకళలాడేలా తీర్చిదిద్దాలని బల్దియా కమీషనర్ ఇలంబర్తి స్పష్టం చేశారు. చెరువులోకి చేరే మురుగునీటికి పూర్తిగా చెక్ పెట్టి, వర్షపు నీరు వచ్చేలా పూర్తిస్తాయి వ్యవస్థను అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని దుర్గం చెరువును జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ,జలమండలి ,ఎస్ ఎన్డిపి విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలించారు .ఈ సందర్భంగా జలమండలి చేపట్టనున్న మురుగునీటి డైవర్షన్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో చర్చించారు .ఎస్ ఎన్ డి పి ఆధ్వర్యంలో చేపడుతున్న స్ట్రామ్ వాటర్ లైన్ పురోగతిని ఆయన పరిశీలించారు .అనంతరం బల్దియా కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ మురుగనీటిని దారి మళ్లించేలా పటిష్టమైన డ్రైనేజీల నిర్మాణానికి సమర్ధవంతమైన ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. భవిష్యత్తులోనూ మురుగు నీటి పరిమాణాన్ని తట్టుకునేలా తగినంత మోతాదులో పైపుల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు .వర్షపు నీరు స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ ద్వారా చెరువులోకి చేరేలా పటిష్టమైన నాణ్యమైన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు .దుర్గం చెరువులో పరిశుభ్రమైన జలాలు నింపి ఆహ్లాదకరమైన పరిసరాలను నగర ప్రజానీకానికి అందించేలా పటిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని కమీషనర్ తెలిపారు .పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జోనల్ కమిషనర్, సంబంధిత విభాగాల అధికారులను బల్దియా కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు.

## ఎన్ హెచ్ ఆర్ సి. సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధిగా నామ వేణు

### నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**
జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) సూర్యాపేట జిల్లా కమిటీ అధికార ప్రతినిధిగా నామ వేణును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఉత్తర్వులు జారీ చేసినట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిడమర్తి నాగేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెహేందికార్ సందీప్, జిల్లా ఉపాధ్యక్షులు కోటాచారి తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు. ఈ



సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన నామ వేణు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని నీతి నిజాయితీతో నిర్వహిస్తానని, తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధిగా నామ వేణు నియామకంతో జిల్లాలో సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హబ్సిగూడలో ఒకే ఫామిలీకి చెందిన నలుగురు ఆత్మహత్య



**కూకట్ పల్లి మార్చి 11 నీలగిరి వార్త**
ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులే కారణమని ప్రాథమిక అంచనాకు వచ్చిన పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారించిన పోలీసులు నారాయణ కాలేజీలో గతంలో లెక్చరర్ గా పనిచేసిన మృతుడు చంద్రశేఖర్ రెడ్డి. గత ఆరు నెలలుగా ఉద్యోగం లేక ఇంటి వద్దనే ఉంటున్నాడు.ఆర్థిక ఇబ్బందులతో ఈరోజు ఆత్మహత్య చేసుకున్నారు. భార్య కవిత, కూతురు 9వ తరగతి, కుమారుడు విశ్వంత్ రెడ్డి ఐదవ తరగతి చదువుతున్నట్లుగా స్థానికులు చెప్పారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## “మునగాల మండల సమాచార హక్కు వికాన సమితి” అధ్యక్షుడిగా ముసుకుల సైదిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక”


**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 11**



మునగాల:సమాచార హక్కు వికాస సమితి మునగాల మండల అధ్యక్షునిగా ముకుందాపురం గ్రామానికి చెందిన ముక్కుల సైదిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటకండ్ల ముకుంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రజలకు సేవ చేయడానికి తగినంత సమయం కేటాయించాలని సమితి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడంలో తన వంతు బాధ్యతను నిర్వహిస్తూ సమితి నియమ నిబంధనలకు లోబడి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆదేశాలకు కట్టుబడి కమిటీ నిర్ణయాల ప్రకారం నడుచుకోవాలని ప్రజలందరికీ మేలు కోసం కృషి చేయాలని కోరుతూ వీరికి నియమించడం జరిగిందని ఆయన అన్నారు.

## సామాజిక న్యాయానికి ప్రతిక కాంగ్రెస్ పార్టీ తక్కెళ్ళపాటి సాయి

**మునగాల ప్రతినిధి(పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 11**



మునగాల:మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళ పాటి సాయి మాట్లాడుతూ, సామాజిక న్యాయఉద్యమ నేపథ్యానికి కాంగ్రెస్ పెద్దపీట కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థులు దళితుడు అద్దంకి దయాకర్.. గిరిజననాయకుడు శంకర్ నాయక్.. బహుజన బిడ్డ విజయశాంతిలకు ఎమ్మెల్సీ సీటు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. మునగాల మండల కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గౌరవం దక్కుతుందని సామాజిక న్యాయానికి ప్రతీక కష్టపడి పనిచేస్తున్న యువనాయకత్వానికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లభిస్తుందని అన్నారు...

# జయహో డాక్టర్ బి.ఆర్ అంబేద్కరా..!

### విశ్వానికే నాయకుడు బి.ఆర్ అంబేద్కర్
### బడుగు బలహీన వర్గాలతోనే రాజ్యాధికారం
### ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారధన్ మహరాజ్



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరు వాడు కాదని,ఆయన అందరి వాడని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్ అన్నారు.సోమవారం రాత్రి వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్క గ్రామంలో అంబెడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఆర్. అనంతయ్య ఆధ్వర్యంలో అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహరాజ్, ప్రకృతికవి గాయకుడు జయరాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ.... యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని, బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నతంగా చదివించాలని సూచించారు. విద్యతోనే ఏదైనా సాధ్యమని అంబేద్కర్ నిరూపించి, రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొంతమందికి పరిమితం కాకుండా అందరి గుండెల్లో గుడి కట్టే విధంగా ప్రయత్నించాలన్నారు. కుల వ్యవస్థను కూకటివేలతో పెకిలించేందుకు అంబేద్కర్ కంటే ముందే సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ కృషి చేశారని తెలిపారు.సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ ఆలోచన విధానాలను అర్థం చేసుకుని అంబెద్కర్ రాజ్యాంగ నిర్మాణం చేశారని అన్నారు.రాజ్యాంగం అమలులోకి రావడంతో నిమ్నజాతులకు ఎంతో మేలు జరిగిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన చేసిందని గుర్తు చేస్తూ రాష్ట్రంలో అత్యధికంగా బీసీ,ఎస్సీ,ఎస్టీలు 85 శాతం ఉన్నపుడు ముఖ్యమంత్రి పదవి కూడా ఈ జాతుల వారికి ఇవ్వకుండా రెడ్లు(రేవంత్ రెడ్డి) ఎలా పరిపాలన చేస్తారని,ఒక వేళ ముఖ్యమంత్రి పదవి రెడ్లకు,వెలుమలకు కాకుండా బిసి,ఎస్టీ,ఎస్సి లకు అప్పచెప్పనప్పుడు కులగణన ఎందుకని ప్రశ్నించారు.ఇప్పుడిప్పుడే చైతన్యం అవుతున్న బిసి, ఎస్సి,ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ బుజ్జగించేందుకు ఎమ్మెల్సీ స్థానాలు కట్టబెట్టిందని,బీఆర్ఎస్ కుడా మరో బీసీ బిడ్డను ఎమ్మెల్సీ గా చేస్తుందన్నారు.డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగం రూపకల్పన చేయకుంటే ప్రజలు ఇంకా అట్టడుగునా అణిచివేతకు గురి అయ్యేవారని, ఆయనను ఈ సమాజం ఎప్పటికీ మరిచిపోరాదని వివరించారు.
ప్రకృతి కవి,కవి గాయకుడు జయరాజ్ మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలు అంబెడ్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు.అంబెడ్కర్ నిజమైన వారసులు మద్యానికి బానిస కారని,ప్రజలు మద్యానికి దూరంగా ఉండాలని అన్నారు.అంబేడ్కర్ వల్లే బాగా చదువుకొని బలహీన వర్గాల ప్రజలు ఆయన లాగా సూటు బూటు వేసుకొని తిరగాలని చెప్పారు.ఏ వసతులు లేని దేశాలు అభివృద్ధి చెందాయని,కానీ మన దేశంలో సారవంతమైన నేలలు,భూమి,ఉక్కు కండరాలు కలిగిన యువత ఉన్న దేశం అభివృద్ధి చెడలేకపోతుంది.దానికి ముఖ్య కారణం కులమే అన్నారు.ప్రతి ఒక్కరు కులం వదిలేస్తే అభివృద్ధి సాధించవచ్చునన్నారు.దేశంలో కుల అహకారంతో హత్యలు నిత్యం జరుగుతున్నాయని,కులం లేకుండా అసలు హత్యలే ఉండవని తెలిపారు.తనకు ఇంటి పేరు ఉండదని, ఎందుకంటే కులం పేరు పెట్టుకుంటే మా కులం వ్యక్తి, మా ఆయన అంటూ వేరు చేస్తారన్నారు.కుల పిచ్చి ఉండొద్దని, ఎయిడ్స్ కంటే ప్రమాదకరం కులమన్నారు.బాబా సాహెబ్ అంబెడ్కర్ బ్రాహ్మణ అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు.బ్రాహ్మణుల పిల్లలను జ్యోతిరావు పూలే సాదుకున్నారని అన్నారు.కులం పునాదుల పై జాతిని,నీతిని నిర్మించలేరని డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ చెప్పారన్నారు.మనుషులందరు సమానమే అంటూ జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్,బీజేపీ నియోజక వర్గ ఇంచార్జీ నవీన్ కుమార్,దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ,కెవిపిఎస్ నాయకులు మహిపాల్, దళిత సంఘాల నాయకులు మల్లేశం, దానయ్య, విజయేందర్,బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజయేందర్ గౌడ్, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ ముదిరాజ్,గ్రామస్తులు ఆర్ .వెంకటేష్, ఆర్ సురేష్,బి.కుమార్,సహదేవ్,జె నర్సింహులు, యాదగిరి, రాందాస్, తదితరులు ఉన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు పంపిణీ

**చదువు పట్ల నిర్లక్ష్యం వహించవద్దు**

**విలువలతో కూడిన విద్యను అందించాలి**



దేవరకొండ నీలగిరి వార్త

విలువలతో కూడిన విద్యను అందించి విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. మంగళవారం పడమటి పల్లి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో లయన్ నల్ల మాద నారాయణరెడ్డి ఆర్థిక సాయంతో పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో పోటీ పడి మార్కులను సంపాదిస్తున్నారని క్రీడలు సైన్స్ సాంస్కృతిక కార్యక్రమాల వైపు రాణిస్తూనే ఆయా రంగాలలో విద్యార్థులను శిక్షాత్మలను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీజే శాంసన్ నల్ల మాద నారాయణరెడ్డి, నారాయణ సింగ్ లకుమారపు మల్లయ్య ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు సన్మానం చేసిన ఐలయ్య యాదవ్

గట్టుపల్ నీలగిరి వార్తా ప్రతినిధి మార్చి 11:



ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నూతనంగా ఎమ్మెల్సీగా ఏంపికైన నెల్లికంటి సత్యం అన్నారు. హైదరాబాద్లో ఎల్బీ నగర్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ నివాసంలో నెల్లికంటి సత్యంకు ఐలయ్య యాదవ్ సంతోష దంపతులు మరియు పలువురు నాయకులు స్వాగతం పలికి సన్మానం చేశారు. సిపిఐ నాయకులు కార్యకర్తలు. నియోజకవర్గం ప్రజాల ఆశీర్వాదం తోనే ఈ స్థాయికి రావడం జరిగిందని.వారి అకంక్షలకు అనుగుణంగా పనిచేస్తనన్నారు. పేద వర్గాల గొంతుకగా సత్యం ఉంటారని నెల్లికంటి సత్యంకు ఎమ్మెల్సీ రావడం పట్ల ఐలయ్య యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరెంటోతూ శ్రీరామ్. తిరుపారి వెంకన్న. కైలాష్. గోపి.జినుకాల లింగస్వామి. రాంసింగ్. అఖిలేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గిరిజనులు హెూలీ లెంగి ఉత్సవాలు

నీలగిరి వార్త గాంధారి:-



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని గాంధారి మండల కేంద్రంలో జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ గుడి సమీపంలో బంజారా సాంప్రదాయ నృత్యమైన హెూలీ లెంగీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గిరిజన సాంప్రదాయ దుస్తులు ధరించి, గిరిజనులతో కలిసి పాటలకు నృత్యం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా గిరిజన సాంప్రదాయ దుస్తులు ధరించి నాట్యంలో పాల్గొన్నారు.
ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, మహాశివరాత్రి నుండి దాదాపు 15 రోజులు పౌర్ణమి ఉపవాస దీక్షతో జరుపుకునే లింగీ పండుగలో పాల్గొనడం ఆనందకరమని తెలిపారు. గిరిజనుల హెూలీ లెంగీ పండుగకు ఆహ్వానించబడటం సంతోషకరమని, ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఏ మదన్ మోహన్ తో కలిసి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, గాంధారి మండల మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, రాష్ట్ర బంజార సంగం అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయాకులు, ఎల్లారెడ్డి నియోజకవర్గ %ఒ% మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు %ఒ% నాయకులు , కార్యకర్తలు మరియు బంజారా సోదరీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

**డాక్టర్ ప్రసన్న హరికృష్ణ**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తు విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేసిన డాక్టర్ ప్రసన్న హరికృష్ణ విజ్ఞప్తి చేసారు. మంగళవారం కరీంనగర్లోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవ వనరులు అభివృద్ధి చెందాలంటే విద్యా, ఆరోగ్యం, ఉపాధి రంగాలకు అధిక నిధులు కేటాయించాలన్నారు. నీళ్లు, నిధులు, నియమాకాలు ఏజెండాగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించు కున్నప్పటికి గత 10 సంవత్సరాలుగా విద్యారంగానికి చాలిచాలని నిధులు కేటాయించడం శోచనీయమన్నారు. దేశ సగటు బడ్జెట్ నిధులు విద్యారంగానికి 14.7 శాతం కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో గత 10 సంవత్సరాల కాలంలో కేవలం సగటున 6.6 శాతం నిధులు కేటాయిస్తే ప్రస్తుత ప్రభుత్వం గత సంవత్సర బడ్జెట్లో ఒక శాతం పెంచి 7.75 కేటాయించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు వాష్ రూమ్లకు వెళ్లాలంటే క్యూలో నిలుచొనే దుస్థితి ఉందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు విద్యారంగ అభివృద్ధికి తమ బడ్జెట్లో రెండంకెల నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అందులో సగం కూడ కేటాయించకపోవడాన్ని ఆయన ఏద్దేవా చేసారు. మానవ వనరుల పెంపులో విద్య,వైద్యం పాత్ర ఎనలేనిది అని అన్నారు.దక్షిణ భారత్లోని అంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రంలో డబుల్ డిజిట్ సంఖ్యలో విద్యారంగానికి నిధులు కేటాయిస్తే మన రాష్ట్రంలో మాత్రం సింగిల్ డిజిట్ కేటాయింపులు చేయడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యారంగానికి ఈ బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలని, విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, మానవ వనరుల అభివృద్ధికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్య్రమంలో ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నేతన్నలు



చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 11:



చేనేతలకు లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా మంగళవారం చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్) ఆధ్వర్యంలో నేత కార్మికులు చండూరు మున్సిపల్ చౌరస్తాలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేతల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఎప్పటికప్పుడు కృషి చేస్తూ కార్మికులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం అందరూ కలిసి పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీనివాసులు, సిపిఎస్ నాయకులు రాపోలు జగదీష్, కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జూలూరు వెంకటేశం, బొల్ల వెంకటేశం, చిట్టిపోల్ వెంకటేశం, కోశాధికారి వర్కాల విజయ్, రాపోలు జగదీష్, ప్రధాన కార్యదర్శి దూస గణేశ్, ప్రచార కార్యదర్శి సంగెప్ మల్లేష్, సంగెపు గణపతి, యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్,గంజి అశోక్, శ్రీకాంత్, రావిరాల రాజు, శివరాజు,ఏషాల మహేష్, తిరందాస్ ఆంజనేయులు, ఏలే సుధాకర్, నందు, వీరేశం,సత్తయ్య, శ్రీనాథ్ రాఘవేంద్ర, రవి,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ఫలితాల్లో అభ్యర్థులకు తీవ్ర అన్యాయం

**"తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్"**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ గ్రూప్1 ఫలితాలలో అభ్యర్థులకు తీవ్రంగా అన్యాయం జరిగింది అని అన్నారు, టీజీపీఎస్ ఛైర్మెన్ బుర్ర వెంకటేశం ఐఏఎస్ గారి భుజం పై బాధ్యత పెట్టి బీసీ, బలహీన వర్గాల నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసారు.మొదటి వంద మంది ర్యాంకుల వివరాలు వారి పరిక్ష వివరాలు పూర్తి స్థాయి సమాచారం పబ్లిక్ డొమైన్ లో పెట్టాలి, వారు ప్రిపేర్ అయ్యిన కోచింగ్ సెంటర్ల వివరాలు బట్టబయలు చెయ్యాలి, మాతృభాష తెలుగులో గ్రూప్ 1 రాసిన అభ్యర్థుల పై వివక్షత చూపారు, తెలుగు అభ్యర్థులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు,గ్రూప్1 పేపర్ రి కౌంటింగ్ కాదు రి వాల్యూవేషన్ (మూల్యాంకనం )చెయ్యాలి,గ్రూప్ 1 ఎగ్జామ్లో లో రెడ్డి అభ్యర్థులకు అవకాశాలు డి.ఎస్.పి లు, ఆర్డీవో లు కట్టబెట్టడం కోసం రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది, రోల్ రిజర్వేషన్లు తుంగలో తొక్కి ఓపెన్ వచ్చిన బీసీ, ఎస్సీ,ఎస్టి,అబ్యర్థులను రిజర్వేషన్ల కేటగిరీలో చూపించే దిశగా కుట్ర జరుగుతుంది,గత పదిసంవత్సరాల నుండి ప్రిపేర్ అవుతూ గ్రూప్ 1 కి సబ్జెక్టుపరంగా గా ఎలాస్టిక్ గా రాసిన అభ్యర్థులకు తక్కువ మార్క్స్ వేసి షార్ట్ జిపిటి ని యూస్ చేసుకొని రాసిన అభ్యర్థులకు ఎక్కువ మార్కులు వెయ్యడం జరిగింది, ఓపెన్ కేటగిరిలో సెలెక్ట్ అయ్యిన బీసీ ఎస్టీ ఎస్సీ అభ్యర్థులకు ఓపెన్ కేటగిరీ లోనే %జీఓ% యివ్వాలి, అని డిమాండ్ చేశారు, ఈకార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మేకపోతుల నరేందర్ గౌడ్ ,సుధగాని హరిశంకర్ గౌడ్ సుధగాని ఫౌండేషన్ చైర్మన్, దేశగాని సాంబ శివ గౌడ్, వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ ఉద్యమ వేదిక,పాలడుగు శ్రీనివాస్, ఓయూ జాక్ చైర్మన్,నగిరి ప్రవీణ్ కుమార్, జాతీయ ఓబీసీ విద్యార్థి సంఘం, ఎర్ర శ్రీహరి గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం, గిరగని భిక్షపతి గౌడ్, పేదలరిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపకఅధ్యక్షులు, దాసరి మూర్తి,రాష్ట్రకార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం, అన్నగౌడ్ నారా గౌడ్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ఉప్పునూరి రాజా గౌడ్, నిజామాబాద్ జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షులు, పవర్ కపిల్, రాష్ట్ర ఈసీ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు దుర్వినియోగంపై విచారణ

**చైర్మన్, హెచ్ఎం తీర్మానం మేరకు నిధులు డ్రా ఎలా...?**

నాంపల్లి నీలగిరి వార్త మార్చి,11:



మండలంలోని చిట్టెంపహాడ్ ప్రాథమిక పాఠశాలకు మంజూరైన అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు దుర్వినియోగం అయినాయని అందిన ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాంపల్లి ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మంగళవారం చిట్టెంపహాడ్ పాఠశాలలో విచారణ చేపట్టారు. పాఠశాలకు మైనర్ మరమ్మతులు, మూత్రశాలల నిర్మాణం, మంచినీటి సదుపాయం కోసం, ఎలక్ట్రిసిటీ పనుల కోసం ఆరు లక్షల 50 వేల రూపాయలు అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు మంజూరు కావడం జరిగింది. పాఠశాలకు చేయవలసిన ఎలక్ట్రిసిటీ పనులు చేయలేదని, మంచినీటి వసతి కల్పించవలసి ఉండగా పాత ట్యాంకుకు నల్ల కనెక్షన్లు ఇచ్చినట్లు, మోటర్ బిగించకుండా ఇటీవలనే ఎలాంటి కరెంట్ కనెక్షన్, పైప్ లైన్ కనెక్షన్ లేకుండా వాటర్ ట్యాంకులో ఒక పాత మోటర్ వేసి ఉంచినట్లు ప్రత్యేక అధికారి గుర్తించారు. మూత్రశాలలు నిర్మించవలసి ఉండగా నిర్మించకుండానే సగం పనులు చేసి పనులు పూర్తయినట్లుగా రిపోర్టు ఇవ్వటం ఏమిటని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అంటే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉంటారు. కేవలం చైర్మన్, హెచ్ఎం తీర్మానం మేరకే నిధులు ఎలా డ్రా చేస్తారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఎం బి నమోదు చేసిన పనులపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నిజనిర్ధారణ చేయాలని, పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేయాలని, మూత్రశాలల నిర్మాణం చేపట్టాలని ప్రజలు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరి స్వర్ణకుమారి, మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్, మండల పరిషత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, బుషిపాక ఏడుకొండలు, గిరి స్వామి, బచ్చనబోయిన శ్రీశైలం, పందుల బిక్షం, అబ్బనబోయిన సైదులు, బుషిపాక నరేష్, కృష్ణ ఉగ్గపల్లి శ్రీను, వజ్జ వెంకట్ రెడ్డి, నరసింహ, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులను ప్రవేశపెట్టాలి

**విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులను ప్రవేశపెట్టాలని విద్యార్థి సేన ఆధ్వర్యంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాల కిష్ట రెడ్డి హైదరాబాద్ లో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ కోర్సులు అందుబాటులో లేకపోవడం వలన విద్యార్థులు ఇతర నగరాలకు, దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు.దీనితో పేద విద్యార్థులకు ఆర్థిక భారం పెరిగిపోతుందని అన్నారు. అలాగే, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల మార్కెట్లో ఉన్న డిమాండ్ను గుర్తిస్తూ, ఈ కోర్సులు విద్యార్థులకు సమర్థవంతమైన ప్రొఫెషనల్ నైపుణ్యాలు అందిస్తాయని, ఇవి వారికి ఉత్తమ ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ లో ఈ కోర్సులు పూర్తి చేసిన వారు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. టెక్నాలజీ, మేనేజ్మెంట్, కమ్యూనికేషన్, అనలిటికల్ స్కిల్స్ వంటి నైపుణ్యాలు ఉన్నాయి.ఈ కోర్సులను కామారెడ్డి జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉంచడం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమవుతుంది అన్నారు. విద్యార్థుల సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఎంబీఏ ఎంసీఏ కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు పవన్, సురేష్, ప్రసాద్, రిషబ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## దంజిలాల్ తండా మాజీ సర్పంచ్ లలిత భీమ్ సింగ్ నాయక్ సేవలు అభినందనీయం



నీలగిరివార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండలం దంజిలాల్ తండా గ్రామపంచాయతీ లో గుండెపోటుతో చనిపోయిన జగ్రామ్ నాయక్ గారి దహన సంస్కారానికి వచ్చిన వారి బంధుమిత్రు లకు, గ్రామ ప్రజలకు అన్నదానం చేసినారు. గతంలో చనిపోయిన వ్యక్తి దహన సంస్కారాలకు వచ్చిన బందు మిత్రులకు కూడా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ లలిత భీమ్ సింగ్ నాయక్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్లు, ఊరు పెద్ద మనుషులు, పాల్గొనడం జరిగింది.


## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



మద్దిరాల నీలగిరి వార్త మార్చి 12

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మృతురాలు కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో కిన్నెర భద్రమ్మ కొద్ది రోజుల క్రితం చనిపోవడం జరిగినది మంగళవారం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులు ఓదార్చడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భద్రమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముక్కాల పవిలమల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి జిల్లా కార్యదర్శి పచ్చిపాల వెంకన్న పాల్వాయి బాలయ్య చామకూర్ శ్రీనివాస్ ఎల్లు అశోక్ రెడ్డి గారే చంద్రు జక్కి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 14న వాహనాల వేలం పాట



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టుబడిన 5 స్కూటర్లు ఒక మారుతి వ్యాన్ ఒక ఆటో ను ఈనెల 17న వేలంపాట వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్ తెలిపారు.

ఈ వాహనాలకు 18% జీఎస్టి కూడా ఉంటుందని ఆసక్తి కలవారు ముందుగా రూ.5000 రూపాయలు డిపాజిట్ చేసి తమ పేరును నమోదు చేసుకోగలరని సిఐ సూచించారు.

## పిడిఎఫ్ బియ్యం పట్టివేత

**ఎస్సై ఆంజనేయులు.**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో అక్రమంగా ఓ వ్యక్తి పిడిఎస్ రైస్ తరలిస్తుండగా మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన భూక్య శ్రీనివాస్ అనే వ్యక్తి తిప్పాపూర్ గ్రామంలో తక్కువ ధరకు పిడిఎస్ రైస్ దొరుకుతుందని 4.83 క్వింటాళ్ల బియ్యాన్ని కొని తరలిస్తుండగా డిటి ఎర్రం కృష్ణయ్యతో కలిసి పోలీసులు అతనిని పట్టుకొని, వెహికల్ ను సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ కోసం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష



ముదిగొండ నీలగిరి వద్ద మార్చి 11.
ఎస్సీ వర్గీకరణకు తక్షణమే చట్టం తేవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, వి.హెచ్.పి.యస్, యువసేన మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల ఇంచార్జి నూకల నాగేశ్వరావు మాదిగ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు ద్రోహం చేస్తోందని ఆరోపించారు.మే. 12 నుంచి జరగనున్న శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీ రాజకీయ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యేంత వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు అనిల్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు పడిశాల నాగేశ్వరావు మాదిగ, వి.హెచ్.పి.యస్ మండల అధ్యక్షుడు గుంజులూరి రాంబాబు మాదిగ, యువసేన మండల అధ్యక్షుడు నారాపొంగు జాని మాదిగ, అలాగే యాంౘ్రాతి నాగరాజు మాదిగ, గుర్రం రాము మాదిగ, నారాపొంగు కిరణ్ మాదిగ, బంక నాగేశ్వరావు మాదిగ, బొడ్డు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ మరియు ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ శ్రీధర్ స్వామి

ముదిగొండ నీలగిరి వార్త మార్చి 11



ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం పండ్రేగుపల్లి తదితర గ్రామాల్లో నర్సరీ మరియు పశువుల షెడ్ ను ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీలో భాగంగా ఎంపీడీఓ శ్రీధర్ స్వామి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ లకు పలు సూచనలు చేశారు అనంతరం ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించి, పనుల్లో లోపాలు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అలాగే ఉపాధి హామీ కూలీల హాజరు, చెల్లించిన నగదు లెక్కలను పరిశీలించారు. ఉపాధి కూలీలు ఎక్కువగా హాజరయ్యేలా చూడాలని అన్నారు అలాగే ప్రతి ఒక మొక్క బ్రతికేలా చర్యలు తీసుకోవాలని నాణ్యమైన మట్టిని వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీల సెక్రటరీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల నీలగిరి వార్త.
మంగళవారం సంగెం మండల కేంద్రంలోని రైతు వేదిక యందు సంగెం మండలం 17వ డివిజన్ కి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం 1556మందికి 15 కోట్ల 57 లక్షల 78వేల 496 రూపాయలు,సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 1173 మంది లబ్ధిదారులకు 3కోట్ల 68 లక్షల 61 వేల రూపాయలను ఎల్ఓసి పథకం ద్వారా 69 మందికి 1 కోటి 33 లక్షల 91వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు.గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# నిరుపేద మహిళలు ఆర్థికంగా చేయూత ఇచ్చే ప్రోగ్రాం ఐటిసి బంధన్ కార్యక్రమం




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
నిరుపేద మహిళలు ఆర్థికంగా చేయూత ఇచ్చే ప్రోగ్రాం,,,, ఐటిసి బంధన్ కార్యక్రమం వ్యాపార స్వలంబన లో రాణించే విధంగా వారికి కావలసిన ముడి సరుకు( కిరాణా అయితే కిరాణా వస్తువులు ఇప్పించటం,,, టైలరింగ్ అయితే కుట్టుమిషన్ వస్త్రాలు ఇప్పించడం,,, ఇలా మహిళ ఏ రంగంలో రాణిస్తుందో వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించిన ఐటీసీ సంస్థ.....
వారు ఆ రంగంలో రాణించాలని,,, వారం వారం వారిని పర్యవేక్షిస్తూ సూచనలు ,సలహాలు ఇస్తూ ఆర్థికంగా నిలబడే విధంగా ఐటిసి సంస్థ భరోసా ఇచ్చింది.మహిళలకు ఇచ్చిన సమయంలో ఆయా రంగంలో విజయం సాధించిన మహిళలకు ఐటిసి ప్రాంగణంలో %ఋణూౠాూ% ,, పినపాక భద్రాచలం ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు ,తెల్లం వెంకట్రావు...

# పూడికతీత మట్టి తరలింపు వేగంగా జరగాలి

### హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద





హనుమకొండ నీలగిరి వార్త.
హనుమకొండ భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియ వేగవంతంగా జరగాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు లో పూడికతీత పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పరిశీలించారు. భద్రకాళి చెరువు నుండి పూడికతీత మట్టి తరలింపు రూట్ మ్యాప్, వాహనాల రాకపోకలకు సంబంధించి వేస్తున్న ఫార్మేషన్ రోడ్డు పనులు, మట్టి తరలించేందుకు ఇచ్చే వాహనాల కూపన్లను పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఎంత తరలించారనే వివరాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులో నుండి కట్టవరకు చేపట్టిన ఫార్మేషన్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపును అధికారులు వేగవంతం చేయాలన్నారు. పూడికతీత మట్టి ని బుధవారం నుండి ప్రారంభించాలన్నారు. పూడికతీత మట్టి పనులు జరుగుతున్న ప్రాంతంలో విద్యుత్తులైట్లను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలింపు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పూడికతీత మట్టి పనులు సజావుగా సాగేటట్టు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సాగునీటిపారుదల శాఖ ఈఈ శంకర్, డీఈ హర్షవర్ధన్ , కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్

### ద్వితీయ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో యంత్రాల పనితీరు పరిశీలన



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
హన్మకొండ లోని బాలసముద్రం లోని వెహికల్ షెడ్ లో గల సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే మంగళవారం క్షేత్ర స్థాయి లో ఆకస్మికంగా తనిఖీ చేసి ట్రాన్స్ఫర్ స్టేషన్ లో గల యంత్రాల పనితీరు ను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ఏజెన్సీ ప్రతినిధుల తో చెత్త నిర్వహణ తీరు గురుంచి అడిగి తెలుసుకొంటూ యంత్రాలలో ఎంత పరిమాణంలో చెత్తను వేస్తున్నారు? ప్రతి రోజు ఎన్ని ఆటోలు స్టేషన్ కు వస్తున్నాయి? వాహనాలకు సంబంధించిన లాగ్ బుక్కులు నిర్వహిస్తున్నారా?వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సి ఎం హెచ్ ఓ ను ఆదేశిస్తూ ఏజెన్సీ వారు ఖచ్చితం గా విధులు నిర్వహించేలా చూడాలని ఏజెన్సీకి చెందిన కంప్రెసర్ వాహనాలు కచ్చితంగా మూడు ట్రిప్పులు వేయాలని ట్రాన్స్ఫర్ స్టేషన్ కు ఎంత పరిమాణంలో తడి పొడి చెత్త వస్తుందని? తడి చెత్తను ఎక్కడ కంపోస్టు ఎరువుగా మార్చుతున్నారని? కంపోస్టు ఎరువు పరిమాణాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని డి ఆర్ సి సి కేంద్రాలలో పొడి చెత్త పెరిగేలా చర్యలు తీసుకోవాలని వాహనాల మరమ్మత్తుల కోసం షెడ్‌కు వచ్చే వాహనాలను జాప్యం లేకుండా మరమ్మత్తులు పూర్తి చేసి పంపించాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి ఎంహెచ్ఓ డా. రాజేష్ ఈ ఈ మహేందర్ డి ఈ శివానంద్ సానిటరీ సూపర్వైజర్ నరేందర్ ఏ ఈ సంతోష్ సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రబీ కాలా పంటలకు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు డిబిఎం ద్వారా సమృద్ధిగా పంటలకు నీరు అందేలా చూడాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ డిబిఎమ్ 54, 57 కాలువ ద్వారా రబి కాలానికి పంటలకు నీరు సమృద్ధిగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మహబూబ్నగర్, ఉకల్, ఘటికల్, జగన్నాథపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి కలెక్టర్ వ్యవసాయ పంట పొలాలను సాగునీరు అందుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మైలారం బ్యాలెన్సింగ్ సందర్శించి నీటి నిలువ సామర్థ్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారాబంది నీటి విడుదల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ చివరి పంట వరకు రబీ కాలానికి పంట చేతికి వచ్చేవరకు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా సాగునీరు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఇరిగేషన్ ఈఈ రమేష్ బాబు, డిఈ కిరణ్ కుమార్, తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ డే వేడుకలు, ర్యాలీ నిర్వహణ



ముదిగొండ నీలగిరి వార్త మార్చి 11.
ఖమ్మం నెహ్రూ యువ కేంద్రం మరియు ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో ముదిగొండ మండల పరిధిలోని వల్లభి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు.యువతకు విజ్ఞానాన్ని చేరువ చేయడంలో భాగంగా ఎస్సే రైటింగ్ మరియు సైన్స్ ఫెయిర్ నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పి. శోభ, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షుడు చింతామాల పాపయ్య, సైన్స్ టీచర్లు విద్య, మధు, రమేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న మంత్రి కొండా సురేఖ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
మంత్రి కొండా సురేఖ తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా జనగామ అసెంబ్లీ నియోజకవర్గం చేర్యాల మండలం నాగపురి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ప్రశాంత్ కుమారుడు నయన్ కుమార్ మాటలు రాక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఏ హాస్పటల్ కి పోయినా 8 నుంచి 10 లక్షలు ఖర్చు అవుతుంది అని చెప్పడంతో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచన మేరకు తక్షణమే వారి పరిస్థితి తెలుసుకొని కింగ్ కోటి లోని ప్రభుత్వ ఈఎన్టి ఆసుపత్రికి ఎనిమిది లక్షల రూపాయలను సీఎంఆర్ఎఫ్ ద్వారా అటవీ పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ఇప్పించడం జరిగింది.

# ప్లాస్టిక్ రహిత డివిజన్‌గా తీర్చిదిద్దుతా

### 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ పల్లం పద్మ రవి మంగళవారం ఉదయం స్థానిక డివిజన్ లో మునిసిపల్ ఎం హెచ్ ఓ రాజేష్, సూపర్వైజర్ భాస్కర్, ఇన్స్పెక్టర్ ఇస్రం శ్రీను, జావాన్ కిరణ్, జీవన్ అధికారులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి వాడవాడకు తిరుగుతూ పారిశుద్ధ పనులను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ని ప్లాస్టిక్ రహిత డివిజన్ గా తీర్చిదిద్దాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే దిశగా ప్రయత్నాలు చేయాలని ప్రజల్లో చైతన్య కల్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించడం జరిగిందనీ తెలిపారు.

# మహిళలు అర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**మహిళలు డబ్బు అనే భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను విస్తరించుకోవాలి**

**అనుకొని అతిధిగా గ్రామ మహిళ సమైఖ్య సమావేశానికి కలెక్టర్ హాజరు.. హర్షం వ్యక్తం చేసిన గ్రూపు సభ్యులు**

**కేజి. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో మార్చి -11:
అధునిక ప్రపంచంలో పోటీతత్వం పెంచుకుంటూ మహిళల జీవితాలలో స్పష్టమైన మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడుతున్నాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమైఖ్య సభ్యులకు సూచించారు.
మంగళవారం కలెక్టర్, వైరా మండలం పర్యటనలో వుండగా, కేజీ. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశం జరుగుతుందని తెలుసుకున్న కలెక్టర్ అనుకొని అతిధిగా సమావేశానికి హాజరయ్యారు. 23 మంది సంఘ సభ్యులున్న చిన్న సమావేశానికి కలెక్టర్ రావడంతో సమాఖ్య సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గ్రామం పరిస్థితి, అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, గ్రామ కార్యదర్శి, అధికారుల పనితీరు, పర్యవేక్షణ, అంగన్వాడి కేంద్రం, త్రాగునీరు సరఫరా తదితర వివిధ అంశాలపై మహిళలతో వారి మధ్య కూర్చొని కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పేదరికం అంటే డబ్బు లేకపోవడం కాదని, ఉన్న డబ్బును సరైన మార్గంలో ఉపయోగించుకొని మరింత అర్థికంగా ఎదగడం ముఖ్యమని తెలిపారు. మహిళలకు ఆర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే అన్ని రంగాలలో అభివద్ధికి బాటలు పడుతాయని వివరించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు పురోగతి సాధించి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, డబ్బు పై భయం పోవాలని, రకాల సందేహాలు, సమస్యలు ఉంటాయని వాటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే భావన ఉండవద్దని, చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక సందర్భాలు మన ముందు సాక్ష్యంగా ఉన్నాయని గుర్తు చేశారు.మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, మిల్క్ పార్లర్, పాడి పశువుల యూనిట్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మైక్రో ఎంటర్ ప్రైజెస్, క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళలతో తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు మాల్స్ కు దీటుగా ఖమ్మం నగరంలో వైరా రోడ్ నందు ఖమ్మం మహిళా మార్ట్ ను ఆకర్షణీయంగా, అధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.మహిళ సహాయక సంఘాలు, చిరు వ్యాపారులకు తోడుగా ఉంటూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులలకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్రాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి అర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే సూచనలు, అనుభవాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తుమని అన్నారు. మహిళలు వ్యాపార నిర్వహణ లో పంచసూత్రాలను పాటిస్తూ ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీకు, మేము ప్రభుత్వం, అధికారులు అండగా ఉంటూ, కావల్సిన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

